క్లుప్తంగా

మర్యాదపూర్వకంగా..



నెల్లూరు సిటీ: జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డిని నగరంలోని వారి నివాసంలో పార్టీ రాష్ట్ర రైతు విభాగ అధికార ప్రతినిధి బట్టేపాటి నరేంద్రరెడ్డి మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. ఈ సందర్భంగా కృతజ్ఞతలను తెలియజేశారు.

పూలే జయంతి రేపు



మాట్లాడుతున్న వెంకటలక్ష్మమ్మ

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): మినీబైపాస్‌లోని పూలే విగ్రహం, కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జ్యోతిరావు పూలే జయంతిని శుక్రవారం నిర్వహించనున్నామని బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి వెంకటలక్ష్మమ్మ తెలిపారు. పూలే జయంతి వేడుకల సన్నాహక సమావేశాన్ని మద్రాస్ బస్టాండ్ సమీపంలోని జిల్లా బీసీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. బీసీ సంఘాల నేతలు జనార్దన్‌రాజు, ఆదిశేషయ్య, మోచర్ల మధు, కాలేషా, బాబురెడ్డి, వీరరాఘవులు, ఉదయ్‌శేఖర్, చక్రధారి, భాస్కర్, దయాకర్, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి



నెల్లూరు(క్రైమ్): పట్టాలు దాటుతూనో?, బహిర్భూమికి వెళ్లో.. తెలియదు గానీ రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన విజయమహల్ గేట్ సమీపంలో నెల్లూరు వైపు వచ్చే పట్టాలపై బుధవారం తెల్లవారుజామున జరిగింది. మృతుడి కుడి చేతిపై అమ్మ, ఓం అనే పచ్చబొట్లున్నాయి. సమాచారం అందుకున్న నెల్లూరు రైల్వే ఎస్సై మాలకొండయ్య ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడి వయస్సు సుమారు 35 ఏళ్లు ఉండొచ్చని భావిస్తున్నారు. మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీకి తరలించి కేసు నమోదు చేశారు.

సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి విరాళం



నెల్లూరు రూరల్: ఆర్మీలో హవల్దార్‌గా పని చేసిన శ్రీనివాస శాస్త్రి జ్ఞాపకార్థం సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి రూ.2.5 లక్షల విరాళాన్ని ఆయన తల్లి సీత ప్రకటించారు. దీనికి సంబంధించిన చెక్కును సైనిక్ బోర్డు జిల్లా చైర్మన్, కలెక్టర్ ఆనంద్‌కు బుధవారం అందజేశారు. జిల్లా సైనిక సంక్షేమాధికారి హరికృష్ణ పాల్గొన్నారు.

పోషణ్ పక్వాడా పక్షోత్సవాలు



నెల్లూరు(వీఆర్సీసెంటర్): వెంకటేశ్వరపురం సెక్టార్ పరిధిలోని జనార్దన్‌రెడ్డికాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడా పక్షోత్సవాలను బుధవారం నిర్వహించారు. వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లక్ష్మీరాజ్యం, వర్కర్స్ రాధ, మాధవి, భాగ్యలక్ష్మి, రమణమ్మ, ఆదిశేషమ్మ, శాంతి, శైలజ, లక్ష్మి, ఫాతిమా పాల్గొన్నారు.

వ్యవసాయ పరికరాల అందజేత



నెల్లూరు సిటీ: వ్యవసాయ పరికరాలను ఆమంచర్లలో బుధవారం అందజేశారు. 15 తైవాన్ స్ప్రేయర్లు, ఒక రోటోవీటర్, కల్టివేటర్లను పంపిణీ చేశారు. జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, సహాయ వ్యవసాయ సంచాలకులు శేషగిరిరావు, నందం శ్రీనివాసులు మండల వ్యవసాయాధికారి నాగమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆడిటర్లతో సమీక్ష సమావేశం



నెల్లూరు(వీఆర్సీసెంటర్): జిల్లాలోని సహకార సంఘాలకు సంబంధించిన ఆడిట్ ప్రక్రియను ఆన్‌లైన్ పద్ధతిలోనే ఇక నిర్వహించాలని డీసీఓ గురప్ప పేర్కొన్నారు. 2024 – 25కు సంబంధించిన సహకార సంఘాల ఆడిట్‌పై జిల్లాలోని సహకార శాఖ ఆడిటర్లతో సమీక్ష సమావేశాన్ని నగరంలోని డీసీఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. జిల్లా సహకారశాఖ ఆడిట్ అధికారి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

పర్యాటకంగా నెల్లూరు బ్యారేజ్ అభివృద్ధి

నెల్లూరు(బారకాసు): నెల్లూరు బ్యారేజ్ పరిసర ప్రాంతాలను పర్యాటకంగా తీర్చిదిద్దనున్నామని కమిషనర్ సూర్యతేజ పేర్కొన్నారు. 52వ డివిజన్లోని రంగనాయకులపేట, రైలు వీధి, పెద్ద తోట, గోపురం వీధి, యాదవ వీధి, ఆనకట్ట వీధి, తిక్కన పార్కు తదితర ప్రాంతాల్లో బుధవారం పర్యటించిన ఆయన మాట్లాడారు. బ్యారేజ్‌ను సందర్శించేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని, ఈ క్రమంలో సుందరంగా తీర్చిదిద్ది మౌలిక వసతులను కల్పించనున్నామని వెల్లడించారు. తిక్కన పార్కును అభివృద్ధి చేసి చరిత్రను సందర్శకులు తెలుసుకునేలా చర్యలు చేపట్టనున్నామని చెప్పారు. అనంతరం పాత మున్సిపల్ కార్యాలయ సమీపంలోని అన్న క్యాంటీన్‌ను సందర్శించి.. ఆహార నాణ్యత, నిర్వాహకుల సేవలను పరిశీలించారు. టోకెన్ విధానం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆహారాన్ని అందించాలని సూచించారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, అధికారులు రహంతుజానీ, ఉద్యాన శాఖ ఏడీ ప్రదీప్ కుమార్, రెవెన్యూ ఆఫీసర్ ఇనాయతుల్లా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సూర్యతేజ

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కమిషనర్ సూర్యతేజ హెచ్చరించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శానిటేషన్ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పారిశుధ్యంలో మార్పు వారంలో కనిపించాలని ఆదేశించారు. అనుమతుల్లేకుండా విధులకు గైర్హాజరైతే వారి స్థానంలో కొత్తవారిని నియమిస్తామని స్పష్టం చేశారు. డివిజన్లలో పారిశుధ్య పనులు పూర్తిస్థాయిలో జరిగేందుకు అవసరమైన పరికరాలకు సంబంధించిన వివరాలను అందజేయాలని ఆదేశించారు. అదనపు కమిషనర్ నందన్, ఎంహెచ్‌ఓ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

పలువురికి పరామర్శ

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని 47వ డివిజన్ కుక్కలగుంటలో అనారోగ్యంతో బాధపడుతున్న రంగనాథస్వామి ఆలయ మాజీ చైర్మన్ ఇలపాక శివకుమార్‌ఆచారిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని ఆరాతీసి త్వరగా కోలుకోవాలని కాంక్షించారు.

➡ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత శంకర్ మామ కోదండరామాచారికి పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి నివాళులర్పించారు. 47వ డివిజన్లోని కుక్కలగుంటలో శంకర్ కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



➡ గ్యాస్ సిలిండర్ పేలి గాయపడి రామచంద్రారెడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీనివాసనగర్ మూడో వీధికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రమణమ్మను పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పరామర్శించారు.

ప్రాథమిక పాఠశాలలో పరిశీలన



నెల్లూరు (టౌన్): మహాత్మాగాంధీనగర్‌లోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను డీఈఓ బాలాజీరావు బుధవారం సందర్శించారు. బడి మానేసిన పిల్లలు అస్మా, అబీదా కౌసర్‌ను తిరిగి పాఠశాలలో చేర్పించారు. స్కూల్ వాతావరణం, సదుపాయాలను పరిశీలించి విద్యార్థుల సంఖ్య తగ్గకుండా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. నెల్లూరు రూరల్ ఎంఈఓ మురళీధర్, ప్రధానోపాధ్యాయులు ఖాజారహంతుల్లా, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కులగణనకు డిమాండ్



మాట్లాడుతున్న అంకయ్య

నెల్లూరు(వీఆర్సీసెంటర్): రాష్ట్రంలో కులగణనను చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య డిమాండ్ చేశారు. సంతపేటలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కులగణన చేసేలా అసెంబ్లీలో తీర్మానం చేయాలని పేర్కొన్నారు. నేతలు సిరాజ్, రమణయ్య, రామరాజు, రాంబాబు, షానవాజ్, అజీజ్, మున్నా, రెహమాన్, వనజ, సోఫియా తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కళాశాలలో గెస్ట్ లెక్చర్



ప్రదీప్‌కుమార్‌కు సత్కారం

నెల్లూరు (టౌన్): బ్యాంకింగ్ రంగంలో తాజా ధోరణలు.. ప్రజలకు అందిస్తున్న వినూత్న సేవలు అనే అంశంపై నగరంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో గెస్ట్ లెక్చర్‌ను ఎంబీఏ విభాగ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కెనరా బ్యాంక్ ఏజీఎం ప్రదీప్‌కుమార్ హాజరయ్యారు. అనంతరం ఆయన్ను సత్కరించారు. ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి, ఎంబీఏ డీన్ ధనుంజయ్ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల వితరణ

నెల్లూరు(బృందావనం): త్యాగరాజనగర్‌లోని ఆరెమ్మార్ వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులను బాప్టిస్ట్ చర్చి డొనీహాల్ షో యువర్ లవ్ అగాపే టీమ్ ఆధ్వర్యంలో బుధవారం అందజేశారు. సభ్యులు కృపారాజన్, మేరీ సరళ, ప్రభావతి, మేరీ బ్లెస్సింగ్టన్ ఆశ్రమ నిర్వాహకుడు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జంబుమహర్షి యాగం రేపు

నెల్లూరు(బృందావనం): మూలాపేటలోని ద్రౌపదీదేవి సమేత కృష్ణ ధర్మరాజస్వామి దేవస్థానంలో జంబుమహర్షి యాగాన్ని శుక్రవారం ఉదయం నిర్వహించనున్నామని అగ్నికుల క్షత్రియ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరువత్తూరు శివశంకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అగ్నికుల క్షత్రియులు హాజరుకావాలని కోరారు.

అయ్యప్పస్వామికి పూజలు రేపు

నెల్లూరు(బృందావనం): నగరంలోని అయ్యప్ప దేవస్థానంలో స్వామి, అమ్మవారికి విశేషాభిషేకాలు, పూజలను శుక్రవారం నిర్వహించనున్నామని అయ్యప్ప సేవా సమాజ అధ్యక్షుడు గూడల శేషగిరిరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు తరలి రావాలని కోరారు.

వైఎస్సార్సీపీ నేతలకు అనిల్ పరామర్శ



నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని 53వ డివిజన్‌కు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు నాగసుబ్బారెడ్డి, బ్రహ్మారెడ్డి అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి అనిల్‌కుమార్ వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ఖలీల్ అహ్మద్, పార్టీ 53వ డివిజన్ ఇన్‌చార్జి వెంగళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు



నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని అంబేడ్కర్ భవన్ వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని మాలమహానాడు ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ విజయ్‌కుమార్ హాజరయ్యారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసులు, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు వాదనాల వెంకటరమణ, నగరాధ్యక్షుడు కమతం అశోక్, కొత్తకోట కిరణ్, గణేష్, వడ్లమూడి రమేష్‌చౌదరి, మందిపాటి శ్యామ్, చంద్రగిరి అశోక్, వైఎస్ చౌదరి, ఉన్నం మహేష్ తదితరులు పాల్గొన్నారు

కలెక్టరేట్ వద్ద రైతు ఆందోళన



నెల్లూరు రూరల్: ఆక్రమణకు గురైన తన 20 ఎకరాలను తిరిగిప్పించాలని డిమాండ్ చేస్తూ దుత్తలూరు మండలం భైరవరం పంచాయతీ జంగాలపల్లికి చెందిన వీరరాఘవరెడ్డి తన నలుగురు పిల్లలతో కలిసి కలెక్టరేట్ వద్ద బుధవారం బైఠాయించారు. ప్లకార్డులు చేతబట్టి తన పొలాన్ని ఇప్పించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జంగాలపల్లిలోని 348 సర్వే నంబర్‌లో 10.16 ఎకరాలు, 349 సర్వే నంబర్‌లో 9.39 ఎకరాల పొలం ఉందని, ఇతర మండలాలకు చెందిన వ్యక్తులు దాన్ని ఆక్రమించి రెవెన్యూ అధికారుల సాయంతో అడంగల్‌లో పేర్లు సైతం నమోదు చేసుకున్నారని ఆరోపించారు. దీనిపై తిరుగుతున్నా న్యాయం జరగలేదని, దీంతో కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టామని చెప్పారు.

ఘనంగా అరసం ఆవిర్భావ దినోత్సవం



రాహుల్ సాంకృత్యాయన్ చిత్రపటానికి నివాళులు

నెల్లూరు(బృందావనం): కరెంటాఫీస్ సెంటర్‌లోని విద్యాలయంలో అభ్యుదయ రచయితల సంఘ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. విజ్ఞానయోధుడు రాహుల్ సాంకృత్యాయన్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెరుగు రామకృష్ణ, అభ్యుదయ కవి ఆచార్య కాంజీవరం రాధాకృష్ణ, సంఘ జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి శివకుమార్, కార్యదర్శి అవ్వారు శ్రీధర్‌బాబు, టేకుమళ్ల వెంకటప్పయ్య, ఐనకోట రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వీఆర్ స్కూల్లో కార్పొరేట్ విద్య

నెల్లూరు(బారకాసు): నగరంలోని వీఆర్ స్కూల్‌ను పునఃప్రారంభించి నిరుపేదలైన చిన్నారులకు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా విద్యా వసతులను మంత్రి నారాయణ ఆలోచనల మేరకు కల్పించనున్నామని కమిషనర్ సూర్యతేజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏడు తరగతి గదులను డిజిటల్ క్లాస్ రూమ్‌లుగా సిద్ధం చేశామని చెప్పారు. నర్సరీ నుంచి తొమ్మిదో తరగతి వరకు ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించనున్నామని వెల్లడించారు. అత్యున్నత ప్రమాణాలతో విద్యాబోధనతో పాటు అల్పాహారం, భోజన వసతి, దుస్తులు, పుస్తకాలను ఉచితంగా అందజేయనున్నామని ప్రకటించారు. ఉచిత బస్సు ద్వారా స్కూల్‌కు తరలించేలా ప్రణాళికలను సిద్ధం చేశామని వివరించారు. అత్యంత నిరుపేదలుగా ఉన్న కుటుంబాల చిన్నారులు, అనాథలు, తల్లీ లేదా తండ్రిని కోల్పోయిన వారు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి ప్రాధాన్యమివ్వనున్నామన్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో 840 మంది చిన్నారులకు అడ్మిషన్ కల్పించనున్నామని, వచ్చే ఏడాది నుంచి పదో తరగతి విద్యాబోధన జరిగేలా చర్యలు చేపట్టనున్నామని చెప్పారు.

పాలిటెక్నిక్ కళాశాలలో అభివృద్ధిపై ఆరా

నెల్లూరు (టౌన్): వెంకటేశ్వరపురంలోని ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ కళాశాలను రీజినల్ జాయింట్ సెక్రటరీ, తిరుపతి.. నిర్మల్‌కుమార్ ప్రియా బుధవారం సందర్శించారు. కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆరా తీశారు. పలు అంశాలపై ప్రిన్సిపల్ రామారావుతో చర్చించారు.

డయల్ యువర్ డీఎం - 2 నేడు

నెల్లూరు సిటీ: డయల్ యువర్ డీఎం – 2 కార్యక్రమాన్ని గురువారం నిర్వహించనున్నామని రెండో డిపో మేనేజర్ శివకేశవ్‌యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 99592 25642 నంబర్‌ను సాయంత్రం నాలుగు నుంచి ఐదు గంటల్లోపు సంప్రదించి సూచనలను తెలియజేయాలని కోరారు.

అన్నదమ్ములపై దాడి

నెల్లూరు(క్రైమ్): పానీపూరి తింటున్న అన్నదమ్ములపై కొందరు అకారణంగా దాడిచేసి గాయపర్చిన ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. వివరాలు.. ఉమ్మారెడ్డిగుంటకు చెందిన వలీఖాన్ తన సోదరుడు సయ్యద్‌తో కలిసి అదే ప్రాంతంలోని ఓ స్కూల్ సమీపంలో గల పానీపూరి బండి వద్దకు ఈ నెల ఆరో తేదీ రాత్రి వెళ్లారు. ఈ క్రమంలో గుర్తుతెలియని నలుగురు వ్యక్తులు అక్కడికొచ్చి పానీపూరి బండి నిర్వాహకుడిపై దాడి చేశారు. అక్కడే పానీపూరి తింటున్న సయ్యద్‌పై దాడి చేస్తుండగా, వలీఖాన్ అడ్డుకున్నారు. దీంతో వీరిద్దరిపై దాడి చేసి పరారయ్యారు. బాధితుల ఫిర్యాదు మేరకు వేదాయపాళెం పోలీసులు కేసు నమోదు చేశారు.

'బతుకుదెరువుపై దెబ్బ కొట్టారు'

నెల్లూరు రూరల్: సర్వే నంబర్ 36లో ఐదు సెంట్ల భూమిని ప్రభుత్వం కేటాయించిందని, అందులో ప్రొవిజన్ స్టోర్ పెట్టేందుకు గదిని నిర్మిస్తే, రాత్రికి రాత్రే అధికారులు కూల్చేసి బతుకుదెరువుపై దెబ్బ కొట్టారని మర్రిపాడు మండలం పడమటినాయుడుపల్లికి చెందిన షబ్బీర్ వాపోయారు. ఈ మేరకు నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో బుధవారం ఆయన మాట్లాడారు. తనను పోలీస్‌స్టేషన్‌కు ఆదివారం రాత్రి తీసుకెళ్లారని, నాగినేనిపాడుకు సంబంధించిన పది మంది వ్యక్తులు, తహసీల్దార్, ఎస్సై వచ్చి జేసీబీలతో గదిని కూల్చేశారని ఆరోపించారు. అడ్డొచ్చిన తన బంధుమిత్రులపై దాడి చేశారని చెప్పారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని 33 / 11 కేవీ శెట్టిగుంట రోడ్డు సబ్‌స్టేషన్లో మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా గురువారం ఉండదని నెల్లూరు టౌన్ ఈఈ శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీనివాసనగర్, జాకీర్‌హుస్సేన్‌నగర్, కిసాన్‌నగర్, సింహపురి కాలనీ, మైపాడు రోడ్డు తదితర ప్రాంతాల్లో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం రెండు వరకు సరఫరా ఉండదన్నారు.

దోర్నాల హరిబాబుకు సత్కారం



నెల్లూరు(బృందావనం): ఉగాదిని పురస్కరించుకొని సీఎం చంద్రబాబు ద్వారా కళారత్న అవార్డును అందుకున్న కళాకారుడు దోర్నాల హరిబాబును గాంధీబొమ్మ సమీపంలోని 25 కళాసంఘాల కార్యాలయంలో బుధవారం సత్కరించారు. కళాసంఘాల అధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి, కన్వీనర్లు అమీర్‌జాన్, కోసూరు రత్నం, భాస్కర్, శివలంకి జనార్దన్, రవికుమార్, రెమో, బాలు, మురళీకృష్ణారెడ్డి, నారాయణ, కట్టప్ప తదితరులు పాల్గొన్నారు.

ఫైలేరియా నివారణకు చర్యలు

నెల్లూరు(అర్బన్): జిల్లాలో ఫైలేరియా నివారణకు వైద్య సిబ్బంది పటిష్ట చర్యలు చేపట్టాలని డీఎంహెచ్‌ఓ సుజాత సూచించారు. కోటమిట్ట పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు ఆయింట్‌మెంట్, టవల్, మగ్గు, మాత్రలు తదితరాలతో కూడిన ఎమ్మెమ్డీపీ కిట్లను జిల్లా మలేరియా నివారణాధికారి హుస్సేనమ్మతో కలిసి బుధవారం అందజేసిన అనంతరం ఆమె మాట్లాడారు. వ్యాధి ఉన్న వారు ప్రతి మూడు నెలల్లో 12 రోజులు చొప్పున ఏడాది పాటు జిల్లా వైద్య శాఖ కార్యాలయంలోని ఫైలేరియా విభాగంలో చికిత్స పొందాలని సూచించారు. మలేరియా నివారణ సహాయాధికారి నాగార్జునరావు, మెడికల్ ఆఫీసర్ జునైద్ సిద్ధిఖ్, సీఓ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెమ్డీపీ కిట్లను అందజేస్తున్న అధికారులు

లివర్ దానంతో ప్రాణాలు కాపాడొచ్చు

నెల్లూరు(అర్బన్): జిల్లా వాసులు పలువురు తమ లివర్‌ను దానం చేయడం ద్వారా రక్తసంబంధీకుల ప్రాణాలను కాపాడుకున్నారని చెన్నై గ్లెనిగల్స్ హాస్పిటల్ లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ డాక్టర్ రజనీకాంత్ పేర్కొన్నారు. లివర్ మార్పిడి చేయించుకొని ఆరోగ్యంగా ఉన్న వారితో కలిసి సండే మార్కెట్ సమీపంలోని గ్లెనిగల్స్ క్లినిక్‌లో విలేకరులతో బుధవారం ఆయన మాట్లాడారు. స్టోన్‌హౌస్‌పేటకు చెందిన సత్యనారాయణకు వేరే రక్త గ్రూపు ఉన్న తన సోదరుడు లివర్‌ను దానం చేయగా, సర్జరీ ద్వారా విజయవంతంగా అమర్చామన్నారు. లివర్ మార్పిడిపై అపోహలను వీడాలని కోరారు. అసిస్టెంట్ మేనేజర్ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రజనీకాంత్

రూ. 17.7 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులు

నెల్లూరు సిటీ: నగరంలో రూ.17.7 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులను త్వరలో చేపట్టనున్నామని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నారాయణ మెడికల్ కళాశాలలోని తన క్యాంప్ కార్యాలయంలో కార్పొరేషన్ అధికారులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 54వ డివిజన్లోని షాదీ మంజిల్ నిర్మాణానికి తన సొంత నిధులు రూ.50 లక్షలను ఇవ్వనున్నానని చెప్పారు. రూ.4.8 కోట్లతో ఎన్టీఆర్ సుజల స్రవంతికి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. ప్రతి ఇంటికీ 20 లీటర్ల మంచినీటిని రూ.రెండుకే డిస్పెన్సింగ్ యూనిట్ల ద్వారా అందజేయనున్నామని వివరించారు. కమిషనర్ సూర్యతేజ, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నారాయణ

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

కలెక్టరేట్ ఎదురుగా మహబూబ్‌ఖాన్ పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 17 మందికి రూ.16.8 లక్షల మేర సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి నారాయణ అందజేశారు.

సమైక్యత శంఖారావ సభ జయప్రదానికి పిలుపు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): సమైక్యత శంఖారావ సభను జయప్రదం చేయాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి రషీద్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు అజీజ్ పిలుపునిచ్చారు. బాలాజీనగర్‌లోని సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బుధవారం వారు మాట్లాడారు. విజయవాడలోని సిద్ధార్థ కళాశాలలో సభను ఈ నెల 13న నిర్వహించనున్నామని వివరించారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. నేతలు రవూఫ్, సర్దార్ అహ్మద్, సిరాజ్, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నేతలు

మెప్మా ద్వారా వినూత్న కార్యక్రమాలు

నెల్లూరు(బారకాసు): అనేక వినూత్న కార్యక్రమాలను ప్రజలకు మెప్మా చేరువ చేస్తోందని ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధమ్మ పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పొదుపు సంఘాలతో బుధవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి కుటుంబంలో ఒకర్ని పారిశ్రామికవేత్తగా తయారు చేసేందుకు గానూ పొదుపు సంఘ సభ్యుల డేటాను ఇప్పటికే సేకరించామని వివరించారు. దీని ఆధారంగా ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేసి వారికి పెద్ద ఎత్తున రుణ సౌకర్యాన్ని కల్పించి, జీవనోపాధిని మెరుగుపర్చే అవకాశం కలగనుందని వెల్లడించారు. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీనివాస్, డీపీఎం సురేష్, ఎల్‌హెచ్ సుధాకర్, సీఎంఎంలు కవిత, జరీనా, టీఈ కాంతయ్య, లక్ష్మి, మాధవి, శాంతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాధమ్మ

పింఛనర్ల సర్వసభ్య సమావేశం

నెల్లూరు(బృందావనం): కేంద్ర ప్రభుత్వ ఆర్థిక బిల్లుతో పింఛనర్ల భవిష్యత్తు దారుణంగా ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ, స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు విఠపు బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. భక్తవత్సలనగర్‌లోని పెన్షనర్ల సంక్షేమ భవనంలో ప్రభుత్వ పింఛనర్ల జిల్లా శాఖ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్సెమ్ గౌస్, ఉపాధ్యక్షుడు ఖాజారసూల్, వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు ఖాసీం, కోశాధికారి హజరత్తయ్య, సహాధ్యక్షుడు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి ఎస్వీవీఎస్ మూర్తి, వైస్ ప్రెసిడెంట్ గోపాల్, కార్యనిర్వాహక కార్యదర్శి రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విఠపు బాలసుబ్రహ్మణ్యం

మత్స్యకారులకు సాయాన్ని అందజేయాలి

నెల్లూరు (పొగతోట): మత్స్యకార భరోసా గతేడాది రాలేదని, ఈ ఏడాదితో కలిపి రెండేళ్లకు సంబంధించిన నగదును జమచేయాలని ఫిష్‌కాన్ రాష్ట్ర డైరెక్టర్ అర్జిల్లి దాస్ డిమాండ్ చేశారు. ఫిష్‌కాన్ జిల్లా క్రియాశీలక సభ్యుల సమావేశాన్ని నగరంలో బుధవారం నిర్వహించారు. రాష్ట్ర మత్స్యకార సహకార సంఘాల సమాఖ్య మాజీ చైర్మన్ కొండూరు పాలిశెట్టి, ఫిష్‌కాన్ డైరెక్టర్ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు శివాజీ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



మీనాక్షి సుందరేశ్వరుడికి పల్లకిసేవ

నెల్లూరు(బృందావనం): నగరంలోని రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థాన ప్రాంగణంలో గల మీనాక్షి సమేత సుందరేశ్వరస్వామి ఆలయంలో మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, ప్రత్యేక కుంభహారతులు, పల్లకిసేవను బుధవారం నిర్వహించారు. ఉభయకర్తలుగా సన్నపురెడ్డి పెంచలరెడ్డి, పద్మావతి దంపతులు వ్యవహరించారు. ఆలయ నిర్మాణ ఉభయకర్త ఆల్తూరు సులోచనమ్మ, ఆలయ ప్రధానార్చకుడు రఘురామ్మూర్తి, ఈఓ కోవూరు జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

